తనిఖీలు ముమ్మరం చేయాలి

◆ అదనపు కలెక్టర్ మోహన్‌రావు

జడ్చర్ల, అక్టోబర్ 17 : ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వైలైన్స్ టీంలు, మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలు ముమ్మర తనిఖీలు చేయాలని జడ్చర్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు అధికారులకు సూచించారు. మంగళవారం జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయంలో ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వైలైన్స్ టీంలు, మాడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ టీంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అందరూ పాటించే విధంగా చూడాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించాలని, ప్రతీది పరిశీలించి వీడియోలు తీయాలని సూచించారు. ఎక్కడైనా వాహనాలను తనిఖీ చేసే సమయంలో డబ్బులు పట్టుబడితే జిల్లా కమిటీకి తెలియజేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లలో ర్యాంపులు లేకుంటే ఏర్పాటు చే యించాలని, తాగునీరు, విద్యుత్, లాయిలెట్స్, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సెక్టోరల్ అధికారులకు సూచించారు. జడ్చర్ల అసెంబ్లీ ఎ న్నికల సందర్భంగా తాత్కాలికంగా జడ్చర్లలోని ప్ర భుత్వ డిగ్రీ కళాశాలలో ఈవీఎంలను భద్రపర్చడం జరుగుతుందని అక్కడి నుంచే ఎన్నికల రోజు ఎన్నిక ల సామగ్రిని ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జడ్చర్ల తాసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు రాఘవేందర్, సలావుద్దీన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

వేరుశనగ విత్తనాల పంపిణీ

వేరుశనగ విత్తనాలను అందజేస్తున్న శాస్త్రవేత్తలు

జడ్చర్ల, అక్టోబర్ 17 : రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(ఆర్‌కేవీవై) కింద రైతులకు వేరుశనగ విత్తనాలను ప్రాంతీయ వ్యవసాయ స్థానం పాలెం శాస్త్రవేత్తలు, ఇక్రిషాట్ అధికారులు అందజేశారు. జడ్చర్ల మండలంలోని గంగాపూర్, మిడ్జిల్ మండలంలోని దోనూర్, బోయిన్‌పల్లి గ్రామాల్లో రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో వారు రైతులకు గిర్నార్-4 అనే రకం వేరుశనగ విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ గిర్నార్-4 అనేరకం విత్తనం కొత్తగా అభివృద్ధి చేసినందునా అందుకు సంబంధించిన మినీ కిట్స్‌ను రైతులకు ఉచితంగా అందజేశామన్నారు. కార్యక్రమంలో పాలెం శాస్త్రవేత్తలు డాక్టర్ శంకర్, స్రవంతి, నవత, అధికారులు వంశీ, అపర్ణ, ఏఈవో గౌస్‌పాషా పాల్గొన్నారు.

యోగా జట్ల పయనం

యోగా క్రీడాకారులతో డీవైఎస్‌వో శ్రీనివాస్

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 17 : కరీంనగర్‌లో బుధవారం నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి యోగా టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా యోగా జట్లు తరలివెళ్లాయి. మంగళవారం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను డీవైఎస్‌వో శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి యోగా టోర్నీలో పతకాలు సాధించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో యోగా సంఘం కార్యదర్శి బాలరాజు, వాలీబాల్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నవీరయ్య, రగ్బీ సంఘం కార్యదర్శి నిరంజన్‌రావు, వెంకటేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభకు తరలిరావాలి

బాలానగర్, అక్టోబర్ 17 : ఈనెల 18న జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్ కోరారు. మంగళవారం మండలంలోని తిరుమలగిరి, పెద్దబావితండాలో యువకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని యువకులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగన్‌నాయక్, మహేశ్, రవినాయక్ పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, అక్టోబర్ 17 : జడ్చర్ల నియోజకవర్గంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు భీమ్‌రాజు, నాయకులు సుధాబాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, అక్టోబర్ 17 : బుధవారం జడ్చర్ల పట్టణంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ అధ్యక్షుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు కుచ్చర్‌కల్, చెన్నవెల్లి, దోండ్లపల్లి, తిర్మలాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు మండలంలోని రైతులు, మహిళలు, నాయకులు, యువకులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, రమేశ్‌నాయక్, నరహరి, మహిపాల్‌రెడ్డి, అనంద్‌గౌడ్, రామకృష్ణా గౌడ్, సర్పంచులు పాల్గొన్నారు.

నేటి నుంచి బొడ్రాయి ఉత్సవాలు

బాలానగర్, అక్టోబర్ 17 : మండలంలోని పెద్దాయపల్లిలో బొడ్రాయి ఉత్సవాలను బుధవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు సర్పంచ్ మెడికల్ శంకర్ మంగళవారం తెలిపారు. మంగళవారం పండుగ ఏర్పాట్లను సర్పంచ్ గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18న పుణ్యాహవచనం, గణపతి పూజ, నవగ్రహపూజ, దీక్షా ప్రకరణ, గోపూజ, 19న నాభిశిలా, కోట మైసమ్మ దేవి పునః ప్రతిష్ఠా కార్యక్రమం, బొడ్రాయి బోనాలు, 20న కోట మైసమ్మ పండుగ, బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు.

అన్నపూర్ణదేవిగా అమ్మవారు

◆ భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు ◆ ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

జడ్చర్ల/జడ్చర్లటౌన్, అక్టోబర్ 17 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జడ్చర్ల పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో ఆలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని స్కందమాతగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని పాతబజార్ ఆంజనేయస్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శమించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా జడ్చర్లలోని సకలదేవతల ఆలయ ఆవరణలో ప్రతిష్ఠించి దుర్గామాతకు ఆలయ నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బూరెడ్డిపల్లి గ్రామంలోని శివాలయంలో అమ్మవారికి భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాతబజార్ దుర్గమాత కమిటీ గౌరవ అధ్యక్షులు బి. జగదీశ్ సింగ్, పి.రవిముదిరాజ్, ఎ.శ్రీశైలం, ఎస్. గణేశ్, అధ్యక్షుడు ఎ.హరికుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు విక్కీ, ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ ముదిరాజ్, కోశాధికారులు గణేశ్, శిరీష్‌కుమార్, ప్రచార కార్యదర్శులు గుడ్ల రాము, పండ్ల రాఘవేందర్, దుర్గం రాము తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, అక్టోబర్ 17 : దేవీనవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రంతోపాటు మల్లాపూర్, వేముల, వాడ్యాల్, దోనూర్, గ్రామాల్లోని ఆలయాల్లో ప్రతిష్ఠించిన అమ్మవార్లకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో ఇదమ్మ ఆలయంలో ఏ ర్పాటు చేసిన దుర్గామాత అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమించారు. కార్యక్రమంలో అలయ కమిటీ అధ్యక్షుడు శంకర్, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, గోపాల్, కుమార్, రామకృష్ణ, రాఘవేందర్, మల్లయ్య, జంగయ్య, జగన్ గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, అక్టోబర్ 17 : మండలంలోని ఉడిత్యాలలో దేవీ శరన్నరాత్రి ఉత్సవాలు మంగళవారంకొనసాగాయి. మండపంలో వెలిసిన అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మహిళలు కలశాలలో పురవీధుల గుండా ఊరేగించి శివాలయంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివాంజనేయస్వామి భజన మండలి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలమూరులో..

పాలమూరు, అక్టోబర్ 17 : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం సంతానలక్ష్మి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు వైభవంగా నిర్వహించారు.

జడ్చర్లటౌన్ : పాతబజార్ అంజనేయస్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

జడ్చర్లటౌన్ : వాసవీ కన్యాకాపరమేశ్వరీ ఆలయంలో

జడ్చర్ల : సకలదేవతల ఆలయంలో

మిడ్జిల్ ఈదమ్మ ఆలయంలో అన్నపూర్ణదేవిగా అమ్మవారు

పాలమూరు : కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు